క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు, నడిగూడెం, రత్నవరం, సిరిపురం, నారాయణపురం, కరివిరాల సబ్‌స్టేషన్‌ల పరిధిలోని కాగిత రామచంద్రాపురం గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సైదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు ఆయా గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థి వితరణ

చిలుకూరు: మండలంలోని బేతవోలు ప్రతిభ ఇంగ్లిషు మీడియం పాఠశాల పూర్వ విద్యార్థి సాయిలీ నవీన్ వర్మ తన తండ్రి గురుస్వామి జ్ఞాపకార్థం సోమవారం రూ.10 వేల విలువ గల ఆఫీసు టేబుల్, చైర్‌ను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బోళ్ల సత్యనారాయణరెడ్డి, కరస్పాండెంట్ బెల్లంకొండ ఉపేంద్ర ఖన్నయ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్రం, ఉపేందర్,పుష్పావతి, సుహాసిని, సరిత, వెంకటరమణ, మీరాబేగం పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రతిష్ఠ

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన మార్కండేయ సహిత భద్రావతి భావనా ఋషి దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వార పాలకులు, పులి వాహన , కీర్తి ధ్వజ, విమాన కలశ ప్రతిష్ఠాపన వంటి కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యాసంగి వరి నారుమడుల పరిశీలన

నడిగూడెం : వరి నారు మడి యాజమాన్యంలో జాగ్రత్తలు పాటించాలని కోదాడ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డి.యల్లయ్య రైతులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని తెల్లబల్లిలో యాసంగి వరి నారుమడులు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన నారుపెరగడానికి సేంద్రియ ఎరువులు వాడాలని, ఛీడ, పీడల నివారణకు వేప సంబంధిత ద్రావణాలను ఉపయోగించాలన్నారు. ఆయన వెంట ఏఈఓ పిచ్చయ్య, రైతులు గోపి, లెనిన్ ఉన్నారు.


ధాన్యం దళారులకు విక్రయించొద్దు



సిరిపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దారు సరిత

నడిగూడెం : రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని తహసీల్దారు వి.సరిత సూచించారు. సోమవారం మండల కేంద్రంతో పాటు, సిరిపురం, నారాయణపురం గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఆమె రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధరతో పాటు బోనస్ కూడా పొందాలని సూచించారు. ఆమె వెంట ఏపీఎం రామలక్ష్మి, సీసీ సాంబయ్య, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

సాహిత్య లలిత కళల పోటీల్లో ప్రతిభ



బహుమతులతో సెయింటాన్స్ విద్యార్థులు

మఠంపల్లి: గుంటూరు జిల్లా మంగళగిరి నిర్మల ఉన్నత పాఠశాలలో ఈ నెల 16,17తేదీల్లో జరిగిన సీఏస్ఏ సాహిత్య లలిత కళల పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారని మఠంపల్లి సెయింటాన్స్ పాఠశాల హెచ్ఎం రెవ. సిస్టర్ సుజాత, కరస్పాండెంట్ జాక్విలిన్‌రూబీ తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో రెవ.సిస్టర్ మార్గరెట్, ఉపాధ్యాయులు, పీఈటీ ముక్కంటి, స్వర్ణ, మాధవి, శ్రీను, ప్రసన్న, రవళిక, మహేశ్వరీ, మౌలాభి పాల్గొన్నారు.

అందుబాటులో బుడ్డశనగ విత్తనాలు

మునగాల: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం గోదాములో బుడ్డశనగ (మంచిశనగ)విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఓ బుంగారాజు సోమవారం తెలిపారు. ప్రస్తుత యాసంగి సీజన్‌కు అవసరమైన బుడ్డశనగ విత్తనాలకు సబ్సిడీ లేదన్నారు. 20కేజీల సంచి రూ.1.740లకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకొని కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. మంగళవారం నుంచి విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

‘కోదాడ పబ్లిక్ క్లబ్’లో విభేదాలు

- వివాదంగా మారిన క్లబ్ భవన విక్రయం
- రూ.3 కోట్లకు బేరం పెట్టారని ప్రచారం
- అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్న నగం మంది క్లబ్ సభ్యులు
- చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో భవనం



అమ్మకానికి పెట్టిన కోదాడ పబ్లిక్‌క్లబ్ నూతన భవనం

కోదాడ: కోదాడ పబ్లిక్ క్లబ్ సభ్యుల మధ్య విభేదాలు తార స్థాయికి చేరినట్లు ప్రచారం జరుగుతోంది. పదేళ్ల క్రితం రూ.3కోట్లతో పట్టణ సమీపంలోని రాఘవపురం వద్ద నిర్మాణం చేపట్టి మధ్యలోనే నిలిపేసిన కోదాడ పబ్లిక్‌క్లబ్ నూతన భవనాన్ని తాజాగా అమ్మకానికి పెట్టడం.. దీన్ని క్లబ్‌లోని నగ మంది సభ్యులు వ్యతిరేకించడం తీవ్ర వివాదంగా మారింది. ఇప్పటికే క్లబ్ కార్యవర్గం మధ్య పొరపొచ్చాలు రావడంతో సర్వసభ్య సమావేశంలో కార్యవర్గాన్ని మొత్తం రద్దు చేసి డిసెంబర్ 29న నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి తీర్మానం చేశారు. ఇలాంటి సమయంలో క్లబ్‌లో పెత్తనం చేస్తున్న కొద్ది మంది క్లబ్ నూత భవనాన్ని అమ్మకానికి పెట్టడం ..అది కూడా రూ.10 కోట్ల విలువ చేసే భవనాన్ని రూ.3కోట్లకే అమ్మాలని చూడడం ఏమిటని ఇతర సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

అసలు విషయం ఏమిటంటే..

కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో పబ్లిక్‌క్లబ్ ఉంది. పదేళ్ల క్రితం ఈ క్లబ్‌లో పేకాట జోరుగా సాగేది. ఆదాయం రోజు లక్షల్లో ఉండేది. డబ్బులు దండిగా ఉన్న ఆ సమయంలో క్లబ్ కోసం నూతన భవనాన్ని నిర్మించాలని నిర్ణయించారు. అప్పట్లో కోదాడ పెద్దచెరువు అంచున, రాఘవపురం వద్ద మూడు ఎకారాల భూమిని రూ.కోటి ఖర్చు చేసి కొనుగోలు చేశారు. అది కొనుగోలు చేసే సమయంలోనే సదరు భూమి పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉందని సభ్యులు అభ్యంతరం చెప్పినా వినకుండా కొందరు కమీషన్ల కోసం కొనుగోలు చేశారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో అక్కడ మూడు అంతస్తుల్లో నూతన భవన నిర్మాణం చేపట్టారు. దీని కోసం మరో రూ.రెండు కోట్లకు పైగా ఖర్చు చేశారు. ఈ భవనం రాఘవపురం పంచాయతీ పరిధిలోకి వస్తుంది. ఈ భవన నిర్మాణానికి ఏలాంటి అనుతులు తీసుకోకుండానే మూడు అంతస్తులు నిర్మాణం చేశారు. ఈ లోగా రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పేకాటక్లబ్‌లు మూతపడ్డాయి. కోదాడ క్లబ్‌లో పేకాట నిలిచిపోవడంతో ఆదాయం ఆగిపోయింది. మరో కోటి రూపాయలకు పైగా ఖర్చు చేస్తేనే నూతన భవన నిర్మాణం పూర్తవుతుంది. కానీ నిధులు లేక దాన్ని అలాగే వదిలేశారు. ప్రస్తుతం దాన్ని ధాన్యం నిలువ చేసుకోవడానికి రూ.10 వేలకు అద్దెకు ఇస్తున్నారు.

తెరమీదకు అమ్మకం ప్రతిపాదన

క్లబ్ నూతన భవనం గడిచిన పదేళ్లుగా పట్టించుకోకపోవడంతో అది కూలిపోయే ప్రమాదం ఉందని, దాన్ని అమ్మడమే శ్రేయస్కరమని కొందరు క్లబ్ సభ్యులు ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. రూ.3 కోట్లకు బేరం కూడా వచ్చిందని చెప్పడంతో దీన్ని క్లబ్ మాజీ అధ్యక్షులు కొందరు వ్యతిరేకిస్తున్నట్లు తెలిసింది. బ్యాంకుల నుంచి రుణం తీసుకొని దాన్ని ఫంక్షన్‌హాల్‌గా మార్చాలని కొందరు ప్రతిపాదిస్తున్నారు. సహకారచట్టం ప్రకారం నమోదైనందున దీని ఆదాయ వ్యయాలపై ప్రభుత్వం విచారణ జరపాలని కొందరు సభ్యులు కోరుతున్నారు.

చెరువు ఎఫ్‌టీఎల్‌లో భవనం

కోదాడ పబ్లిక్‌క్లబ్ నూతన భవనం కోదాడ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంది. అక్కడ నిర్మాణాలకు ఇప్పటి వరకు అనుమతులు తీసుకోలే దు. ఇది అమ్మకం, కొనుగోలు కుదరదు. తక్కువగా వస్తుందని ఎవరైనా కొనుగోలు చేస్తే వారే నష్టపోతారు. గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. తాజాగా మరోసారి దీనిపై ఫిర్యాదు చేశాం. పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న వాటిని వెంటనే కూల్చి వేయడంతో పాటు, రిజిస్ట్రేషన్ కూడా చేయవద్దు.

– కురదవల్లి బసవయ్య, సామాజిక కార్యకర్త, కోదాడ

ప్రజా ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి



నారాయణపురంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పల్లా వెంకట్‌రెడ్డి

చిలుకూరు: ప్రజా ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. పార్టీ నాయకుడు కీసర గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం సోమవారం చిలుకూరు మండలం నారాయణపురంలో ఆయన స్మారక హాల్‌ను (సీపీఐ కార్యాలయం) ప్రారంభించి మాట్లాడారు. పార్టీ కార్యాలయాలే ప్రజా సమస్యలపై పోరాడే ఉద్యమ కేంద్రాలు కావాలన్నారు. అంతకుముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా, మండల కార్యదర్శులు బెజ వాడ వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, యాల్లావుల రాములు, మేకల శ్రీనివాసరావు, ధనుంజయనాయుడు, పోకల వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, నంద్యాల రామిరెడ్డి, దొడ్డా వెంకటయ్య, చేపూరి కొండలు, కీసర వెంకటేశ్వర్లు, నాగరాజు, కందుకూరి శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

హరికిషన్ మృతి పార్టీకి తీరని లోటు

మునగాల: మండల కేంద్రానికి చెందిన సీపీఐ నాయకుడు, సీనియర్ జర్నలిస్టు చిల్లంచర్ల హరికిషన్ మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన హరికషన్ దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లావుల రాములు, షేక్ లతీఫ్, పోకల వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి, ప్రభాకర్ పాల్గొన్నారు.

బాలోత్సవ్‌లో ‘తేజ’ విద్యార్థులకు బహుమతులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కోదాడ: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నవంబర్ 15 నుంచి 17 వరకు నిర్వహించిన ప్రపంచ తెలుగు బాలల పండుగ-2024లో కోదాడలోని తేజ విద్యాలయానికి చెందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ చూపి బహుమతులు పొందినట్లు పాఠశాల నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పది వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముకాభినయంలో రేవంత్‌రెడ్డి, వినయ్‌తేజ, ఏకపాత్రాభినయంలో వాసుదేవరెడ్డి, డిజిటల్ చిత్రలేఖనంలో శ్రీహర్ష బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉప్పేల రమాదేవి తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు.

వాసవీక్లబ్ గవర్నర్‌గా రాచకొండ విజయలక్ష్మి



ప్రమాణస్వీకారం అనంతరం విజయలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమలాకర్

నేరేడుచర్ల : వాసవీక్లబ్ వి104 ఏ జిల్లా గవర్నర్‌గా మండల కేందారనికి చెందిన రాచకొండ విజయలక్ష్మి ఎంపికైంది. ఈమె వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘంలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె సేవలను గుర్తించిన క్లబ్ గత నెలలో మఠంపల్లి మండలం మట్టపల్లిలో జరిగిన సమావేశంలో క్లబ్ గవర్నర్‌గా ఎంపిక చేశారు. ఆదివారం రాత్రి సూర్యాపేటలో జరిగిన కార్యక్రమంలో ప్రస్తుత గవర్నర్ రాచర్ల కమలాకర్ ఆమెతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ, ఐఈసీ అధికారులు సింగిరికొండ రవీందర్, కోటగిరి రామకృష్ణ, ఎల్‌వీకుమార్, వంగవీటి గురుమూర్తి, రామకృష్ణ, యామ దయాకర్, మిట్టపల్లి రామన్న, శ్యాం, శ్రీదేవి, సత్యనారాయణ, రవి, శశి, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, అబ్బర్వార్ మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ అభినందనీయం



మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజన్‌రెడ్డి

గరిడేపల్లి : పేద మహిళలకు షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శివాలయంలో గీతాచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ, మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతాచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ ఇచ్చి సర్టిఫి కెట్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో గీత ఫౌండేషన్ నిర్వాహకులు లలిత, రాగిరెడ్డి, మంగమ్మ, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, గట్టికొప్పుల కృష్ణారెడ్డి, పెండెం వెంకటరాములు, నకిరేకంటి రవి, చిలక కాశయ్య పాల్గొన్నారు.

మాదిగలను మోసగిస్తున్న కాంగ్రెస్ సర్కార్



నియామక ఉత్తర్వులు అందజేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్: సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయకుండా కాంగ్రెస్ సర్కార్ మాదిగలను మోసగిస్తోందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల జిల్లా నాయకులు కందుకూరి సోమన్న, బోడసునీల్, యాతాకుల రాజన్నమాదిగ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ టౌన్ హాల్‌లో జరిగిన ఆ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 21న తలపెట్టిన మాదిగల ధర్మయుద్ధం మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మేరిగమట్టపల్లి, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా దేవపంగు బాబును ఏకగ్రీవంగా ఎన్నుకుని వారికి నియాపక పత్రాలు అందజేశారు. ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి నందిగామ వినోద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు కందుకూరి శ్రీను, బచ్చలకూరిప్రసాద్, బాలచందర్, నవీన్, విశాఖ, వీరయ్య, ఆరోను, గోపి, ప్రశాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఎస్పీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

గరిడేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ)ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకు కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడిగా అమరారపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఆదిమల్ల బాబురావు, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా సురేష్‌బాబుని నియమించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండమీది నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్టాలిన్, కత్తి నాగబాబు పాల్గొన్నారు.

ఎంఈఓ పాఠశాల సందర్శన

గరిడేపల్లి : విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని గరిడేపల్లి మండల విద్యాధికారి చత్రు నాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని కొత్త అప్పన్నపేట గ్రామ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. పాఠశాలలోని హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కె.సుశీల, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇంజమూరి గురువమ్మ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



చిలుకూరు: కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు



నేరేడుచర్ల : వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు



హుజూర్‌నగర్ : పూజల్లో పాల్గొన్న అయ్యప్పస్వాములు

నేరేడుచర్ల : కార్తీక మూడో సోమవారాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు తెల్లవారు జాము నుంచే కార్తీక దీపాలు వెలిగించారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉగ్రదండి శివ ప్రసాద శర్మ స్వామివారికి అభిషేకం నిర్వహించి సత్యనారాయణ స్వామి వ్రతాలను సంప్రదాయ బద్ధంగా చేయించారు. అదే విధంగా మండలంలోని సోమప్ప దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు.అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఆయా ఆలయ కమిటీల చైర్మన్లు రాచకొండ రామకోటేశ్వర్‌రావు, చిత్తనూరు సత్యనారాయణ ఏర్పాట్లు చేయించారు.

అయ్యప్ప ఆలయంలో..

అనంతగిరి: మండల కేంద్రంలోని హరిహర అయ్యప్ప దేవాలయంలో ఆలయ చైర్మన్ కొండపల్లి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కోదాడకు చెందిన హరిహర అయ్యప్ప భక్తబృందం సామవారం సాముహిక సత్యనారాయణ స్వామివ్రతం ఆచరించారు. కార్యక్రమంలో పందరి వీరయ్య, యరసాని కుమార్, అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, యత్తపు నర్సింహరావు, గాదం లింగయ్య పాల్గొన్నారు.

బాలకోటేశ్వరస్వామి ఆలయంలో..

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురం శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మూడవ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు కోదాడకు చెందిన వంగవీటి శ్రీనివాసరావు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వెంపటి రామారావు, పల్లా యుగేందర్‌రెడ్డి, ఏలేటి వెంకటేశ్వరరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక మాస పూజలు

చిలుకూరు: మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాలు ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. అభిషేకాలు, పూజలు, శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆయంలో..

హుజూర్‌నగర్: పట్టణంలోని లింగగిరిరోడ్డులో గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో స్వామివారి జయంతిని పురస్కరించుకుని సోమవారం గురుస్వామి వెంకటనారాయణచారి స్వామి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో రుద్రోజుశ్రీనివాసస్వామి, కళాస్వామి, రాజుగురుస్వామి, కె.శ్రీనివాస్‌స్వామి, శంభయ్య స్వామి, ధనుంజయస్వామి, మహాలక్ష్మి, నందు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్ష



చిలుకూరు : పరీక్ష కేంద్రం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ రాంబాబు



కోదాడలోని ఓ పరీక్ష కేంద్రంలో అభ్యర్థులను తనిఖీ చేస్తున్న నిర్వాహకులు

కోదాడ: రెండు రోజులుగా నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. కోదాడ పట్టణ పరిధిలోని 17 సెంటర్లు, చిలుకూరు మండలంలో రెండు కేంద్రాలు, అనంతగిరి మండల కేంద్రంలో ఒక సెంటర్‌తో కలిపి మొత్తం 20 సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ సెంటర్లకు మొత్తం 7,592 మంది అభ్యర్థులను కేటాయించగా, సోమవారం 3,243 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. హాజరు 42.71 శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. రెండు రోజుల పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు గ్రూప్-3పరీక్షల రీజినల్ కో-ఆర్డినేటర్ బి.సైదిరెడ్డి తెలిపారు.

పాలకుల వ్యతిరేక విధానాలపై పోరు

గరిడేపల్లి : పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో దోసపాటి భిక్షం అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతులు కార్మికులు, మేధావులపై కక్షసారింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ నెల 29న సూర్యాపేటలో జరగబోయే మహాసభలకు ప్రజలు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు. సమావేశంలో బి. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాయిరాల శ్రీనివాస్, యానాల సుశీల, మీసాల మట్టయ్య, మండవ సైదులు, దోసపాటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సభలను జయప్రదం చేయాలని ప్రచారం

హుజూర్‌నగర్‌రూరల్: సూర్యాపేటలో ఈనెల 29,30తేదీల్లో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా కార్యదర్శి వెంకటచంద్ర కోరారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మండలంలోని శ్రీనివా సపురంలో ఐద్వా, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మినరసమ్మ, భాగ్యలక్ష్మి, సైదమ్మ, నాగమ్మ తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల: మండల కేంద్రానికి చెందిన సీపీఐ నాయకుడు, సీనియర్ జర్నలిస్టు చిల్లంచర్ల హరికిషన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన సోదరుడు కందిబండ సత్యనారాయణ, హరి మిత్రబృందం మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నల్లపాటి నాగేశ్వరరావు, ముత్యాల కృష్ణ, నారగాని వెంకన్న, నరేందర్, నాగేందర్, గుండగాని ఉపేందర్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

పాఠశాలకు టీచింగ్ టేబుల్స్ బహూకరణ

చిలుకూరు: మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన గంధ్రా యాదగిరి రూ.12 వేల విలువ గల నాలుగు టీచింగ్ టేబుల్స్‌ను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం దాత యాదగిరిని పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి ఘనంగా పంబా ఆరట్టు, మహా పడిపూజ



అయ్యప్ప ఆలయం వద్ద భక్తజన సందోహం



గరిడేపల్లి : అయ్యప్ప స్వామి వారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు


గరిడేపల్లి : కార్తీక మూడో సోమవారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామికి పంబా ఆరట్టు, మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. గణపతి హోమం, విఘ్నేశ్వర పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని బాజా భజంత్రీలు మేళతాళాలతో గ్రామంలోని పురవీధుల్లో సంకీర్తన గావించారు. అనంతరం ఊరి చివరలో ఉన్న సరస్వతి నది (చెరువు)లో భక్తులు శిరస్సుపై మోసుకు వచ్చిన కళశాలతో అభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి సమయంలో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో మహాపడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్ పురోహితులు కొంపెల్లి కృష్ణశాస్త్రి, సుదర్శనం వరదరాజన్ చార్యులు, వీరమల్ల రమేష్, ఆలయ చైర్మన్ ఎడవెల్లి వెంకట్ రెడ్డి, మల్లయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానంలో అన్నదానం

మునగాల: మండల కేంద్రం శివారులోని అయ్యప్ప దేవాలయం ఆవరణలోని అన్నదాన వితరణ కేంద్రంలో సోమవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 145మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీను తెలిపారు. ఈ అన్నదానానికి రామాలయం పీఠం అయ్యప్ప భక్తబృందం, వారణాసి భాస్కర్ శర్మ, వెలుగూరి అనిల్‌కుమార్-నాగమణి దంపతులు, కోదాటి శ్రీను -శైలజ దంపతులు సహకరించినట్లు శ్రీనివాసచారి తెలిపారు. కార్యక్రమంలో రామాలయం పీఠం గురుస్వాములు సాంబ స్వామి, మామిడి గిరి, నాగరాజు పాల్గొన్నారు.

నత్తనడకన శివాలయ నిర్మాణం

- ఆరేళ్లుగా కొనసాగుతున్న పనులు
- నిధుల విడుదలలో జాప్యమే కారణం



అసంపూర్తిగా నడిగూడెంలోని శివాలయం

నడిగూడెం : మండల కేంద్రంలోని కాగితరామచంద్రాపురం రహదారి వెంట ఆరేళ్ల క్రితం చేపట్టిన శివాలయం నిర్మాణ పనులు నత్తనడకన సాగుగుతున్నాయి. మండల కేంద్రంలోని శ్రీ సారంగేశ్వర స్వామి చెరువు వెంట కాకతీయుల కాలంలో నిర్మించిన శివాలయం కాలక్రమేణ శిథిలావస్థకు చేరింది. దీంతో నూతన శివాలయాన్ని నిర్మించేందుకు అప్పటి ప్రభుత్వం దేవాదాయ శాఖకు రూ.50 లక్షలు మంజూరు చేసింది. ఆరేళ్ల క్రితం పనులు చేపట్టినా బిల్లులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడు. నిత్య పూజలకు ఇబ్బందికరంగా మారిందని, సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు స్పందించి శివాలయం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు. ఈ విషయంపై దేవాదాయశాఖ ఏఈ రాజయ్యను సంప్రదించగా కాంట్రాక్టర్‌కు పెండింగ్‌లో ఉన్న బిల్లులు రాకపోవడం వలన పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నిధులు ఏడు లక్షల రూపాయల మంజూరయ్యాయని, వారం రోజుల్లో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు.